


# నవభూమి

## జిల్లా అనుబంధం

10 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# సమాజంలో మార్పు సివిల్ సర్వీసెస్‌తో సాధ్యం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 10 మందికి సహాయం చేసినప్పుడే మన జీవితానికి సంతృప్తి లభిస్తుంది
- ధైర్యం, పట్టుదల ఉంటేనే సివిల్స్ వంటి పరీక్షలను నెగ్గగలం
- స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09:** సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతోనే సాధ్యమవుతుందని, సివిల్ సర్వీసెస్ ద్వారా మరింత మెరుగ్గా సమాజం మార్పు సాధ్యం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ లో పని చేయాలనే ఆలోచనతో సివిల్స్ వంటి ఉన్నతమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత



మన లక్ష్యాలు, ఆదర్శాలు, ఎవరి కోసం పనిచేయాలని ఈ ఫీల్డ్ ఎంచుకున్నాం వంటి అంశాలను మర్చిపోవద్దని తెలిపారు. మనం ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు ఇతరులు ఎదుర్కోకుండా సమాజంలో పది మందికి సహాయం చేసే అవకాశం పబ్లిక్ సర్వీస్ ఉద్యోగులకు అందుతుందని, ఏ రంగంలో లేని సంతృప్తి ఇక్కడ మనకు దొరుకుతుందని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మన మేధాశక్తి కన్నా పట్టుదల, ధైర్యం చాలా అవసరమని, ఒకసారి విఫలమైనప్పటికీ ధైర్యంగా మరోసారి ప్రయత్నించాలని కలెక్టర్ తెలిపారు. మన సొంత కారణాలు మాత్రమే మనం విఫలమైనప్పుడు మరోసారి ప్రయత్నించేందుకు అవసరమైన ధైర్యం అందిస్థాయి అని అన్నారు. సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతో సాధ్యం అవుతుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కూడా పోరాడిన తర్వాత మాత్రమే సాధ్యమైందని అన్నారు. మనకు కావాల్సిన మార్పు చేతలతోనే సాధ్యమవుతుందని, మాటలతో సాధ్యం కాదని అన్నారు. మార్పు తీసుకుని వచ్చేందుకు సివిల్ సర్వీసెస్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. సివిల్స్ సర్వీస్ లో పోస్టింగ్ వచ్చిన తర్వాత 10 మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తేనే మన జీవితానికి ఒక సంతృప్తి లభిస్తుందని అన్నారు. 35 సంవత్సరాల పాటు మనకు




జీవితంలో పని చేసే అవకాశం లభిస్తుందని, దీనిని బాగా వినియోగిస్తే మనం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యవ్వనంలో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. దేశానికి ధైర్యం, నిజాయితీ గల అధికారులు అవసరమని, ఇక్కడ విద్యార్థులంతా దేశానికి గొప్ప సేవలు చేసే అధికారులుగా పని చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

అనంతరం గ్రూప్ 1 పోటీ పరీక్షలో ర్యాంకర్లకు మెమంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి. అభిరామ్, డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు




# కొత్తగూడెం విమానాశ్రయం కోసం

- కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడితో
- డాక్టర్ తుమ్మల యుగంధర్ భేటీ

**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను ఢిల్లీ లో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలసి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న పలు విమానాశ్రయాల గురించి ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు యొక్క ఆవశ్యకతన వివరించారు. అలాగే వ్యవసాయం, ఆక్వా కల్చర్ కోసం డ్రోన్ ల వినియోగం కోసం కేంద్ర



మంత్రితో చర్చించారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం
- అమ్మాయిలను బాగా చదివించాలి
- సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం
- సారధినగర్‌లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09 :** ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక – సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.

ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు. మౌనిక – సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు.

అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వైద్యురాలు బిందుపల్లవికి వెల్లువలా పుట్టినరోజు శుభాకాంక్షలు

**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కు చెందిన ప్రముఖ ప్రసూతి స్త్రీ సంతాన సాఫల్య వైద్యురాలు డాక్టర్ బిందుపల్లవి కి పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆధ్వర్యంలోని విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. హెల్త్ క్యాంపులు అత్యంత



తక్కువ ధరల్లో ఆపరేషన్లు నిర్వహిస్తూ తన బిందుపల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత ఓపి, రూ.17 వేలకే ఆపరేషన్లు, సంతాన సాఫల్యంలోనూ అత్యధిక సక్సెస్ రేట్ సాధించారని పలువురు ప్రశంసించారు. అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

## శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట) దేవాలయంలో, వైభవంగా 16 రోజుల పండుగ





**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయం పూజారులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారాచార్యులు ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారులు పట్టు కండువాతో కొత్వాల ను సత్కరించి, ఆశీర్వచనం తెలిపారు. అనంతరం దేవాలయం కమిటీ సభ్యులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, బండి అంబేద్కర్, ధర్మపురి రాము, కంఠాల వెంకన్న, పసుమర్తి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధర పెంపు పేద ప్రజలకు పెను ముప్పు

### ఖాళీ సిలిండర్లతో మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన



**జూలూరుపాడు,ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)** వంట గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను దగా చేస్తోందని,పేదలపై పన్నులు పెంచుతూ సంపన్నులకు రాయితీలు ప్రకటిస్తూ నయా వంచన పాలన చేస్తున్నారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ తీవ్రంగా విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో కొమురం భీమ్ చౌరస్తా లో వంట గ్యాస్ పై ధరల పెంపనకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా నిరసన గా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు క్రుడాయిల్ రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటని అన్నారు. పెంచిన ధరలను తగ్గిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బానోతు ధర్మ గోపాల్ రావు,రాయల సిద్దు తోటకూరి నరసింహారావు,లింగాల వీరభద్రం,ఇరప రాజు,కల్తీ నాగేశ్వరావు,ధనమ్మ ,పుష్ప పాల్గొన్నారు.

# ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే వక్ఫ్ చట్టం

- 13న జరగబోయే వక్ఫ్ బచావో ర్యాలీని జయప్రదం చేయండి
- డిసీసీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్




**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** వక్ఫ్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు దశల వారిగా నిరసన చేపడతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాలేద్ సైఫుల్లా అన్నారు. కొత్తగూడెం మైనారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అన్ని మత,



సామాజిక సంస్థల సమన్వయంతో దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని తెలిపింది. సవరణలను పూర్తిగా రద్దు చేసే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. దేశంలోని ముస్లిం సమాజం ఎలాంటి భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై తమతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టనున్న వక్ఫ్ బచావో ర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, సెక్రటరీ గౌస్ పాషా, టౌన్ అధ్యక్షులు జానీ పాషా, వైస్ ప్రెసిడెంట్ అక్బర్ బాయ్, జనరల్ సెక్రటరీ ఖామర్ బాయ్, చుంచుపల్లి మైనారిటీ అధ్యక్షులు గోరేబాబు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం చేయాలి
- అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09:** పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అటవీ, రెవెన్యూ భూముల సమస్యలపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టామన్నారు. పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రవేశ ద్వారం సిద్ధమవుతున్నట్లు అన్నారు. ప్లాట్ ఫామ్స్, రిషిప్షన్ సెంటర్, సఫారీ కోసం అంతర్గత రోడ్లు, సోలార్ వాటర్ తదితర సౌకర్యాల కల్పన జరుగుతున్నట్లు అన్నారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనదర్శిని కార్యక్రమం క్రింద వందలాది విద్యార్థులు పులిగుండాల సందర్శించారన్నారు. జమలాపురం ఎకో టూరిజం పార్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాకులు, సెక్యూరిటీ క్యాబిన్, వసతుల కల్పన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల లో ఇటీవల అగ్ని ప్రమాదం కావాలని చేసిందని, కేసు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. హరితనిధి తో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కి చర్యలు చేపట్టామన్నారు. సీఎ భూముల అప్పగింతలో సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. 201 హెక్టార్ల సిఎ భూములు ఇచ్చినట్లు, ఇంకనూ 122 ఎకరాల సిఎ భూమి అప్పగించాల్సి ఉందన్నారు. ముచ్చర్ల, సింగరేణి, గుబ్బకుర్తి సిఎ బ్లాకుల్లో సమస్యలు ఉన్నట్లు, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో 23 వైల్డ్ లైఫ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల గిరిజనులకు ఆర్వోఎఫార్ పట్టాలు ఇచ్చిన చోట బోర్లు మంజూరు చేసినట్లు, సోలార్ లైన్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పులిగుండాల ఎకో టూరిజం పై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఎఫ్డివో మంజుల, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు









## రేగా కాంతారావు జన్మదిన సందర్భంగా ఆటో డ్రైవర్లకు, నిత్యావసర కిరాణ సరుకుల కిట్టు పంపిణీ

### పాల్గొన్న బత్తుల మధు చంద్





**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో వనమా రాఘువన్న నాయకత్వంలో భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు జన్మదిన సందర్భంగా పాల్వంచ లోని అంబేద్కర్ సెంటర్ నందు 50 మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర కిరాణా సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కంచర్ల రామారావు, నాయకులు ఓరుగంటి అఖిల్, ఎండీ ఎజాస్, నరేష్, జగన్, హరి, పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌లెంట్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**అశ్వాపురం ఏప్రిల్ 9 నవభూమి:** అశ్వాపురం మండలంలోని అశ్వాపురంలోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్,ఎం డి యూసఫ్ మాట్లాడుతూ పిల్లలు చదువుల పట్ల శ్రద్ధ, నిబంధన కలిగి ఉండాలని భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ ఎం డి యాకూబ్ షరీఫ్ మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో ఉండే సమాజంలో మంచి పేరు సాధించుకోవాలని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆశపడతారని వారి ఆశలు సఫలం చేయడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పిల్లలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ఇచ్చి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెనిన్ విజయకుమార్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాల్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు







## ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఏప్రిల్ 09:** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు



తీసుకోవాలని, కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు









## ఎర్రుపాలెంలో బిజెపి మండల కార్యవర్గం

**ఎర్రుపాలెం, నవభూమి ,ఏప్రిల్ 9 :** బిజెపిపార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం ఎరుపాలెంలో రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలలో భాగంగా మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు పాల్గొని ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపట్ల రమేష్,దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు,వందనం గ్రామ మాజీ సర్పంచి కొరిపల్ల శ్రీనివాసరావు, అనగానే రామారావు,గడ్డం శ్రీహరి,గరిక పాటి పురుషోత్తం,రవిరాల అచ్చారావు, పుప్పాలబోలయ్య,కృష్ణారెడ్డి,కొమ్మినేని



కృష్ణారావు,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష

**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు పనితీరు గురించి బుధవారంజిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో డి ఆర్ ఏ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో ధరల పట్టిక ప్రదర్శించాలని, ల్యాబ్ పరిక్షలకు డి ఆర్ ఏ నిర్ణయించిన సరసమైన దరలు తీసుకోవాలని కోరారు.




హాస్పిటల్ ముందు బాగంలో అంబులెన్సు లు తిరగడానికి స్థలము పార్కింగ్ స్థలము ఉండాలని కోరారు. అనుమతి లేని ఆసుపత్రులు మరియు అర్హత లేని వాళ్ళు చికిత్స నిర్వహిస్తే చట్ట ప్రకారంగా చర్య తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్.ఎల్. భాస్కర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విద్య చందన తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్‌కు గడువు పెంపు

## మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా



**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ ని ఈ నెల 15 వరకు పొడిగించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఇంటర్న్‌షిప్ కు ఎన్నికైన యువకులకు స్టైపెండ్ కింద ముందుగా 6వేల రూపాయలు, అనంతరం ప్రతి నెల 5వేల చొప్పున స్టైఫండ్ కేంద్రం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీచదివిన వారికి అవకాశం కలగనుందని, 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగి సంవత్సర ఆదాయం 8లక్షలు లోపు ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. దేశంలోని 500 ప్రసిద్ధ కంపెనీలు ఈ ఇంటర్న్‌షిప్ అందించడంలో భాగ స్వాములుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రెండవ దశలో 5,357 మందికి ఇంటర్న్ షిప్ కు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువకులు తమ ఆధార్ కార్డ్ లింక్ అయి ఉన్న ఫోన్ నంబరు తో ఈ నెల 15 లోపు తమ వివరాలు pminternship.mca.gov.in అను వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటర్న్‌షిప్ కు ఎన్నికైన యువకులకు జిల్లా లోని తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఒక సంవత్సరం పాటు అవకాశం కల్పిస్తారని అన్నారు. కావున ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09:** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.







# పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

## ■ సీపీఎం రైతు సంఘం

**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 9:** మండ లంలోఅకాల వర్షాలు ఈదురు గాలులతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపియం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు.ఎర్రుపాలెం మండలంలోని బీమవరం,గుంటూపల్లి గోపవరం తదితర గ్రామాలలో వీరయ్య ఆధ్వర్యంలో సిపియం పార్టీ రైతు సంఘం నాయకులు పర్యటించి అకాల వర్షాలు, ఈదురు గాలుల వలన దెబ్బతిన్న పంట లనుపరిశీలించారు.రైతులనుఅడిగి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు సంఘం,సిపియం జిల్లా కమిటీసభ్యులు దివ్వెలవీరయ్య మాట్లా డుతూ నోటికొచ్చిన పంట నేలపాలైందని అన్నారు.జిల్లాలో అకాలవర్షాలు,ఈదురు గాలులతో పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మొక్కజొన్న,వరి,మామిడి,సపోట,బొప్పాయి,జామ తదితర పంటలకు వేలాది ఎకరాలలో నష్టం వాటిల్లిందని చెప్పారు.అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని అన్నారు.పంటలకు జరిగిన నష్టాలను తక్షణమే నమోదు చేసి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.అన్ని పంటలకు పంటలబీమా పథకం





వర్తింప జేయాలన్నారు.నష్టపోయిన రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంవిపత్తు సహాయం కింద ఖమ్మం జిల్లాకు నిధులు విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఆహారపంటలకు ఎకరాకు 25 వేలు,వాణిజ్య పంటలకు ఎకరాకు 40 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమోతు హనుమంత రావు, షేక్ జాని,గొల్లపూడి చిన్న కోటేశ్వర రావు, విశ్వనాథం,వేమిరెడ్డి కృష్ణరెడ్డి,సొసైటీ డైరెక్టర్ శ్రీహరి నారాయణ, మందడపు భాస్కరరావు,అనుమోలు,మోహన్రావు, వేంకటకృష్ణపలువురురైతులుపాల్గొన్నారు

# నేషనల్ హైవే పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

- ■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ■ భూసేకరణ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ■ మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతం చేయాలి
- ■ సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమస్యలు పరిష్కరించాలి
- ■ నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09:** నేషనల్ హైవే పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ హైవే ప్రాజెక్టుల పూర్తికి కావాల్సిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా సమస్యలు, పెండింగ్ భూసేకరణ, పనుల అడ్డగింత ఎక్కడైనా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ జరిగిన చోట పంటలు ఉంటే, పంట కోతల వరకు అగాలన్నారు. ఆర్బిటిషన్ పెట్టి, సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రభుత్వ భూమి, ప్రయివేటు భూ యజమానులు భూసేకరణకు అంగీకరించిన చోట పనులు చేపట్టి వేగంగా పూర్తిచేయాలన్నారు. భూనిర్వాసితులకు కేటాయించిన భూమి వద్ద లే అవుట్ బోర్డులు పెట్టి, ఏర్పాటుచేయనున్న వసతుల గురించి తెలియజేయాలన్నారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా



కార్యాచరణ చేయాలన్నారు. జనావాసాల దగ్గరలో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టైం బాండ్ పెట్టుకొని, పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి ప్రభావిత కిష్టారం గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్లాంటేషన్, స్ప్రెయింగ్ తదితర పనులు పూర్తిచేయాలన్నారు. పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, సింగరేణి జీఎం శాలం రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 12న దేవాలయంలో చండీ హెూమం

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి)లో పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హెూమం శనివారం రోజున నిర్వహించనున్నారు. ఈ చండీ హెూమం జరిపించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగుతాయని, ఆర్థిక బాధలు తొలగి, సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయన్నారు.ఈ చండీ హెూమంలో పాల్గొనే భక్తులు ముందుగా, అదే రోజు రూ.2516. లు చెల్లించి టికెట్( రసీదు) పొందాలని, మీ గోత్ర నామములు నమోదు చేసుకోవాలన్నారు. హెూమంలో పాల్గొనే దంపతులకు శేష వస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం నిర్వహించి హెూమం చేయనున్నారు. హెూమములో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర



ధరించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్.6303408458 ల వారిని సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

## విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 9:** గురుకుల ఎంట్రన్స్ పరీక్షలలో సీట్లు సాధించిన చొప్పకట్లపాలెం పాఠశాల విద్యార్థులను ఎంఈఓ బి మురళీమోహన్రావు బుధ వారం అభినందించారు. పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు పరీక్షకుహాజరు కాగానలుగురు సీట్లుసాధించడం జరిగింది. ఎర్రుపాలెం గురుకులంలో ఇద్దరు,పాల్వంచ గురుకులంలో మరో ఇద్దరు మొదటి కౌన్సిలింగ్లోనే సీట్లుసాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మురళీ మోహన్ రావు విద్యర్థులను,పాఠశాల ఉపాధ్యా యులను అభినందించారు

## ఆదుకొనే నాథుడే లేడా మహా ప్రభూ!







**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 9 నవభూమి:** మండలంలో మంగళవారం నాడు సాయంత్రం వచ్చిన గాలి వానకి మర్రిగూడెం రాజాపురం గ్రామాల మధ్యలో ఉన్న వరి పంట మండలంలో మామిడి పంట మొత్తం నేలకి వరిగాయి. బుధవారం నాడు తెలిజెర్ల, నామవరం రెవిన్యూ గ్రామల పరిదిలో వరి పంట వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ ప్రశాంత్ వచ్చి పరిశీలించి రైతులకి తగు న్యాయం చేస్తామని చెప్పారు. రైతులు ప్రభుత్వ తరుపున సహకారం అందించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరబోయిన మోహనరావు, వీరబోయిన అప్పారావు, పుల్లారావు, రమేష్, గాలం చిన్న మల్లరావు, చెవుల భిక్షం, కళంగి కోటేశ్వరరావు, పి మంగయ్య, కోమటి రమేష్, బాలాజీ, రామయ్య, జుబ్బూరు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఊర చెరువులో మొసలి .. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వీపనగండ్ల, ఏప్రిల్ 10 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని అమ్మాయి పల్లి గ్రామానికి వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న గ్రామ ఊర చెరువులో మొసలి ఉన్నదని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి తెలిపారు. చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లే మహిళలు, పశు వులను నీళ్లు తాగించడానికి వెళ్లే పశువుల కాపర్లు, చెరువుకు దగ్గరలో పొలాలు ఉండే రైతులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన తోడ్పాటు అందిస్తాం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్ 09:** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ కు అవసరమైన తోడ్పాటు అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్, ట్రస్టు ద్వారా అందించే సేవలను చైర్మన్ మల్లాది వాసుదేవ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. రోటరీ కమ్యూనిటీ సెంటర్ లోని ఖమ్మం రోటరీ క్లబ్ - రోటరీ ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ ద్వారా వికలాంగులకు కృత్రిమ పాదాలను జైపూర్ టెక్నాలజీ తో గత 15 సంవత్సరాలుగా ఉచితంగా అందిస్తున్నామని, నిరంతరం సాగుతున్న ఈ సేవా ప్రవంతి వేలాది జీవితాల్లో వెలుగు నింపుతున్నదని, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉచితంగా సేవలందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అలింకో సంస్థ ద్వారా క్యాంపు ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అలింకో సంస్థతో సమన్వయం చేసుకునే అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఖమ్మం రోటరీ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోటరీ ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభం అనంతరం అందించే ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల రిపోర్టులు హెల్త్ ప్రొఫైల్ లో నమోదు అయ్యేలా చూడాలని, ఇక్కడి సేవా కేంద్రం ద్వార అందించే సేవలపై ప్రచారం నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో అవసరమైన సహకారం అందిస్తామని, రాబోయే 10 రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలలో నుంచి ఎటువంటి సహాయం అందించే ఆస్కారం ఉందో పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సేవా కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎన్. రవీంద్రనాథ్, దొడ్డపనేని సాంబశివ రావు, కాళ్ళ పాపారావు, పసుమర్తి రంగా రావు, వల్లభనేని రామారావు, ఏజి భూషణ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# ఆడపిల్ల ఇంటి మణిదీపం: ఎంపీడీవో

**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 9 :** ఆడబిడ్డ పుట్టడం ప్రతి ఇంటికి మణిదీపమని ఎంపీడీవో బి సురేందర్ అన్నారు.మండల పరిధిలోని పెగళ్ళపాడు గ్రామానికి చెందిన సగ్గుర్తి జ్యోతి-నారాయణ దంపతులకు ఇటీవల ఆడబిడ్డ జన్మించింది.ఎంపీడీవో బి సురేందర్,ఎసిడిపిఓ కృష్ణ శ్రీ,ప్రత్యేక అధికారి అబ్దుల్ హాలీం,ఎంఈఓ బి మురళీమోహన్రావు లు పెగడ్లపాడు గ్రామంలోని జ్యోతి ఇంటికి వెళ్లి స్వీట్లు, పండ్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో బేబీ బచావో బేబీ పడావో స్ఫూర్తితో మా ఇంటి మణిదీపం కార్యక్రమమును నిర్వహించినట్లు తెలిపారు.ఆడబిడ్డ పుట్టడం అదృష్టమని ఆడపిల్లను చదువునిద్దాం,ఎదగనిద్దాం అని అన్నారు.ఆడబిడ్డలను మగ పిల్లలకు సమానంగా పెంచి వారికి అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు.అంతరిక్షంలో మహిళలు అడుగు పెట్టిన నేటి కాలంలో కొంతమంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు.ఆడపిల్లల ఉన్నతికి ప్రభుత్వాలు ఎన్నో ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది,పిహెచ్ఎన్,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు, వెంటనే ఉపసంహరించుకోవాలి


### సిపిఎం పార్టీ డిమాండ్



**బూర్గంపాడు ఏప్రిల్ 9 నవభూమి:** వంటగ్యాస్ 50 రూపాయలు పెంచినా ధరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని విమర్శించారు. దీనివల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారుల తోపాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల సరుకులు వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెంచారు. 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ 450 రూపాయలు ఉండేదని కానీ ఇప్పుడు బిజెపి వచ్చిన తర్వాత వెయ్యి రూపాయలకి గ్యాస్ సిలిండర్ పెంచడం చాలా దారుణమైన విషయం, ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, అబిదా, రాయల వెంకటేశ్వర్లు, సూర్య, సతీష్, శ్రీను, వెంకట్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ

**అశ్వాపురం ఏప్రిల్ 9 నవభూమి:** అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలో ఏర్పాటుచేసిన అశ్వాపురం మండలానికి చెందిన 44 మందికి 44,05104 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణ, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు





# సిఆర్ ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సిఆర్ 31 వర్ధంతి
- చంద్ర రాజేశ్వర్‌రావు ధన్యజీవి
- భూపోరాటాలకు నాందిపలికి మహానేత సిఆర్




**పాల్వంచ ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో జన్మించి, కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహనీయుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాంది పలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణచివేతకు పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్ధాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత సీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిషలు శ్రమించి, అమరులైన నాటి నాయకులు చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వేములపల్లి శ్రీను, వైఎస్ గిరి, బిక్కులాల్, కొంగర అప్పారావు, చల్లా కృష్ణ, అమృత రావు, ఆదినారాయణ, కృష్ణ, బాలాజీ, రాము, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రామారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

- సమసమాజ నిర్మాణంకోసం పోరాడిన నేతలే నేటి తరానికి ఆదర్శం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు
- ఘనంగా శేషగిరిరావు విగ్రహ పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహావిష్కరణ
- ఎరుపుమయమైన రుద్రంపూర్ కార్మిక ప్రాంతం





**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్లో పునర్నిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బందెల నర్సయ్య విగ్రహాన్ని బుధవారం వారు ఆవిష్కరించారు. తొలుత నేతల చిత్రపతాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులిర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొరల కార్మికుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఈ ప్రాంతంలో బ్రిటీష్ దొరల నిరంకుషపాలనకు, రజాకార్ల దొపిడి వ్యవస్థ నిర్మూళనకోసం పోరాడిన ధీశాలి శేషగిరిరావు అని, అజ్ఞాత దళానికి నాయకత్వం వహించి పోరాడన్నారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో ఎనిమిది గంటల పనివిధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజలకోసం పోరాడిన శేషగిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య, పాపయ్యలు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య సీపీఐ, ఏఐటీయూసీలో రాష్ట్ర స్థాయికి ఎదిగారని, కొత్తగూడెం ప్రాంతాల్లో పార్టీ, యూనియన్ విస్తరణకు ఎనలేని కృషిచేశారన్నారు. గని కార్మిక ఉద్యమాలకు, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో విజయాలు సాదించారన్నారు. సి హెచ్ పి ఎస్ జిల్లా నేతగా, రాష్ట్ర నాయకుడిగా దళిత వర్గ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎలాంటి నేతను కొత్తగూడెం ప్రాంతం కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలన్నారు. వాసిరెడ్డి మురళి, గనిగళ్ళ వీరస్వామి, తోట రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వర్లు, డీ వెంకన్న, సరెడ్డి పుల్లా రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, జిల్లా సమితి సభ్యులు ధమాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, రమణ మూర్తి, భూక్యా శ్రీను, భూక్యా దస్రు, పోలుమూరిశ్రీనివాస్, లక్ష్మిపత్తి, జక్కుల రాములు, కుమారి హనుమత్ రావు, బరిగల సంపూర్ణ, ఫహీమ్, రత్న కుమారి, మునిగడపు వెంకటేశ్వర్లు, రామచందర్, వెంకటరమణ, మద్దెల శివకుమార్, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, బందెల నరసయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు

### శివ చరణ్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి: చీకటి కార్తీక్



**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఈ నెల 11 న జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పిలుపునిచ్చారు. బుధవారం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న చీకటి కార్తీక్ రాష్ట్ర శివచరణ్ రెడ్డి పర్యటన తాలూకు వివరాలు వెల్లడించారు

## పోలీస్ కుటుంబాలకు ఉచిత నేత్రదాన శిబిరం

### ప్రారంభించిన డిఎస్పీ అబ్దుల్ రెహమాన్





**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు అదేశాల మేరకు బుధవారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్ లో పోలీసు కుటుంబాలకు కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. క్యాంపు ను డాక్టర్ శరత్ వరంగల్ మాక్స్ విజన్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 200 మందికి పైగా పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ పోలీస్ అధికారులు కరుణాకర్, శివ ప్రసాద్, రమేష్, రాయల వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కన్నీళ్లు పెట్టిన రైతు కనికరించని అధికారులు

- తార్పలిన్ పరదాలు కోసం ఓ రైతు
- కన్నీళ్లతో కాళ్లు పట్టుకున్నా ఇవ్వని అధికారులు
- అధికారుల సమన్వయ లోపంతోనే ఎండిన ధాన్యం తడిచాయి





**బూర్గంపాడు ఏప్రిల్ 9 నవభూమి:** రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు. రైతు కాళ్లు పట్టుకుంటా తార్ఫాలిన్ పరదాలు ఇవ్వండి ప్రభో అన్న అధికారుల మనసు కరగలేదు. ప్యాక్స్ సొసైటీ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ అధికారుల సమన్వయ లోపం కారణంగా పదుల సంఖ్యలో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది. ఓ రైతు ఆవేదన, రైతే రాజు వినడానికి వినసొంపైన మాట అయినప్పటికీ రైతు నిజ జీవితంలో రాజు అయిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. ఎండనక,వాననక, రాత్రనకా, పగలనకా, పాము అనకా, తేలు అనకా అన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రాణాలను పణంగా పెట్టి ఓ అయ్య దగ్గర అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికొచ్చేసరికి అకాల వర్షాలు వడగండ్లు రావటంతో రైతులకు అపార నష్టాలు. పంటను కోసిన రైతుకు ధాన్యం ఎండబెట్టే వీలు లేక పచ్చి ధాన్యం అమ్మి సొమ్ము చేసుకుందాం అంటే దళారుల దందా ఎక్కువ, ధాన్యం ఆరదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముదాం అనుకుంటే తేమ శాతం నూక శాతం అంటూ మిల్లర్ల మరో దందా. కనికరించాల్సిన వ్యవసాయ అధికారులె రైతుల పాలిట కాటికాపర్లవుతున్నారు. వ్యవసాయ గిడ్డంగుల్లో తార్పపాలిన్ పరదలు ఉన్నప్పటికీ ఒకరి మీద ఒకరు పెట్టుకొని యార్డుకు వచ్చిన వరి ధాన్యాన్ని చేతులారా తడుపుతున్నారు. రైతంటే ఎందుకు ఇంత వివక్ష రైతేడ్చిన రాష్ట్రం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం కలిసి వచ్చిన దాకలాలు లేవు. బూర్గంపాడు మండలంలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ గన్ని బ్యాగ్స్ సరఫరా లేక మిల్లర్ల నుండి అనుమతులు రాక ధాన్యం కేంద్రాలు కొన్ని ఫ్లెక్సీలకె పరిమితమైనట్లు సమాచారం . సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించక రైతులపై చులకన భావంతో వ్యవహరించడం విడ్డూరం కోతకు వచ్చిన పంట నేలకు వరిగిపోయి కొందరు రైతులు నష్టపోతుంటే. కోసిన పంట ఒన్నుకాక మరికొందరు రైతులు నష్టపోతున్నారు రైతుల ఆవేదన ఎవరికి పట్టదా, రైతుకు చావు కేకలు తప్పవా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, చాప కింద నీరుల వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం

- ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
- ఎమ్మెల్యే పాయం





**అశ్వాపురం ఏప్రిల్ 9 నవభూమి:** అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలోని 6 నెంబర్ రేషన్ షాప్ నందు బుధవారం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి స్వయంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల మంజూరు మారుమూల ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన లక్ష్యంగా పనిచేస్తుంది గత ప్రభుత్వం చేయని పన్నులను కాంగ్రెస్ చేస్తుంది. కొత్తగా రేషన్ కార్డు మంజూరు చేసి వారికి సన్న బియ్యం అందిస్తుంది.నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి నా లక్ష్యం అందరి రుణం తీర్చుకుంటా మీ ఇంటి మీ బిడ్డనై.. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా పేదల కోసం ప్రజాభవన్ లో మీ సమస్యల కోసం అన్ని వేళలలో అందుబాటులో ఉంటా గడీల పాలన కాదు. ప్రజా పాలన మనది మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీటిని అందిస్తాం తుమ్మలచెరువుకు జలకల కల్పిస్తాం అశ్వాపురం మండల అభివృద్ధి నా లక్ష్యం ఆనందాపురం గ్రామ ప్రజల సొంతింటి కలలను నిజం చేస్తా ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 135 మంది లబ్ధిదారులు ఎంపిక త్వరలోనే ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తాం నా హాయంలోనే.. గ్రామంలోని అన్ని రోడ్లకు మహర్దశ. అని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అశ్వాపురం తాసిల్దార్ స్వర్ణలత, డిప్యూటీ తాసిల్దార్ శివ కుమార్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీను సేవలు మరువలేనివి, మాజీ మంత్రి వనమా

**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడిగా ఎస్బిఐ ఎస్సై42 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు పాల్గొని శ్రీనివాస్ దంపతుల ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. పోలీస్ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురు మన్ననలను పొంది పదవి విరమణ చేసిన పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. శ్రీనివాస్ దంపతులను తాజ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , తాజా మాజీ35వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్ దిండిగాల రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, సుంకు సత్యనారాయణ, కందుకూరి గణేష్, సైడ్ల రాజు, మేకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా పంపిణీ నిధులు కేంద్రానివి పేరు రాష్ట్రానిది, రైతు సమస్యలపై త్వరలో కిసాన్ మోర్చా పర్యటన



జూలూరుపాడు, ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)- ప్రజా పంపిణీ ద్వారా ఇచ్చే బియ్యం ప్రతి పౌరునికి ఐదు కేజీలు కేంద్ర ప్రభుత్వానివి కేవలం ఒక కిలో రాష్ట్ర ప్రభుత్వానివని అయినా ఆ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హైజాక్ చేసి తమ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఆక్షేపించారు.బుధ వారం జరిగిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో, మొక్క జొన్న కంపెనీలు సరఫరా చేసిన విత్తనాల వలన దిగుబడి తగ్గి నష్ట పోయిన రైతు పంటలను ఈనెల 11వ తేదీన కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని కార్య కర్తలు బూత్ స్థాయి లో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు,భూక్య రమేష్,సిరిపురపు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## కొమ్ముగూడెంలో దేవాలయ ప్రహరీని ఢీ కొట్టిన కారు



జూలూరుపాడు,ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)- మండల పరిధిలో గల కొమ్ముగూడెం లో పెద్దమ్మ తల్లి ఆలయ గోడను కారు ఢీ కొట్టిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం వైపు నుండి కొత్తగూడెం వస్తున్న కారు దేవాలయ సమీపంలో ముందు వెళుతున్న ఆర్టీసీ బస్సును అధికమించే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొని అదుపు తప్పి ప్రక్కనే ఉన్న దేవాలయ ప్రహరీ గోడను ఢీ కొట్టినట్లు సమాచారం. ఆ ధాటికి గోడ కుప్ప కూలింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కరివారిగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ కోటియా,లక్ష్మీ దంపతులకు గాయాపడినట్లు సమాచారం. ఘటనా స్థలానికి స్థానిక ఎఎస్సై మల్లయ్య పోలీస్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సహాయ చర్యలు చేపట్టారు. గాయ పడిన దంపతులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

### మెదక్ జిల్లా కేంద్రంలో బాలాజీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

మెదక్ ప్రతినిధి నవభూమి- నిరుపేద రోగులకు నాణ్యమైన వైద్యం అందించి మంచి పేరు సంపాదిం చుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ లో శ్రీ బాలాజీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం డా.బి.కిరణ్ గౌడ్ (రేడియాలజిస్ట్), డా.బి.సంధ్యారాణి ( గైనకాలజిస్ట్) లు ఎమ్మెల్యే ను నుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం తో పాటు వారి అప్యాంగా పలకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ గౌడ్, ఆసుపత్రి యాజమాన్యం తో పాటు పార్టీ శ్రేణులు బొజ్జ పవన్, మధుసూదన్ రావు,ప్రభాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు

# చండ్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడు

■ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి: దేశంలో భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాధి కల్పించిన చండ్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చండ్ర రాజేశ్వరావు 31వ వర్ధంతిని బుధవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకే, ఉద్యమాలను అనిచివేతను పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్ ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా దస్రు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమార్, ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, జహీర్, వుల్లోజు వెంకట్, లక్ష్మి, గుత్తుల శ్రీనివాస్, పల్నాటి వీణ రాణి, షమీమ్, మర్రి కృష్ణ, రసూల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# జేవిఆర్ ఓసీ తనిఖీ చేసిన డైరెక్టర్ సత్యనారాయణ



కొత్తగూడెం/సత్తుపల్లి ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి: కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జేవిఆర్ ఓసి, సిహెచ్పి ని డైరెక్టర్ (ఈ %ఢ% ఎం) డి. సత్యనారాయణ రావు బుధవారం తనిఖీ చేశారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద డంపర్స్ నుండి బొగ్గు అన్లోడింగ్ చేస్తున్నప్పుడు దుమ్ము, ధూళి లేవకుండా బొగ్గు డంపర్స్ లో నింపుతున్నప్పుడే తడపాలని తద్వారా అన్లోడ్ చేస్తున్నప్పుడు దుమ్ము ధూళి లేవకుండా ఉంటదన్నారు, ప్రైమరీ కోల్ క్రషర్ ఏరియాను తనిఖీ చేశారు. జె.వి.ఆర్ సిహెచ్పి లోని డిశ్చార్జ్ పాయింట్లను, సైలో బంకర్ ను తనిఖీ చేసి అక్కడనుండి దుమ్ము ధూళి నీ రాకుండా ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (సి.హెచ్.పి) తిరుమలరావు, ఎస్ ఓ టు డైరెక్టర్ (ఈ %ఢ% ఎం) కె.వి. రావు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, జెవిఆర్ సి.హెచ్.పి ఇంచార్జ్ కే.సోమశేఖర్, జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, మేనేజర్ జే.వి.ఆర్. ఓసి రాజేశ్వరరావు, డీజీఎం(ఏరియా వర్క్ షాప్) టి. శ్రీకాంత్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, ఎస్ఈ (సి.హెచ్.పి) కార్పొరేట్ కేశవ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు.అభిలాష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

■ ఖమ్మంలోని ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్








ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్ 09 : అనుమానాస్పద పరిస్థితుల్లో మరణానికి గల కారణాలను తెలుసుకోవడం నేర పరిశోధనలో అత్యంత కీలకమని, ఇటువంటి సమయంలో ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక జుబ్లిపురలోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ భవనంలో ఉన్న ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ పని తీరును సైంటిఫిక్ అధికారిణి డా. వి. నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ కు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాల ద్వారా ఫోక్సో, మహిళలపై నేరాలు, ఇతర నేరాల కేసులలో అవసరమైన ఆధారాలు సులభంగా పరిరక్షించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆడియో, వీడియో సరిగ్గా ఉందా లేదా వంటి అంశాలు కూడా ఫోరెన్సిక్ నివేదికలో బయటపడతాయని, సాంకేతిక ఆధారాలతో కేసులు పరిష్కరించేందుకు ఫోరెన్సిక్ నివేదికలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం నిరుపయోగంగా ఉన్న జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ అదనపు భవనాన్ని పరిశీలించి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొని రావాలని, మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి అయూబ్ ఖాన్, సైంటిఫిక్ అధికారి కే. సుధాకర్, ఏ.ఓ. నరసింహా, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు

# పోలీసు జాగిలం యామి మృతి

## అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు

## నివాళులర్పించిన ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య





**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 9:** పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్ రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా పోలీస్ అధికారు లు, జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వీఐపీ, వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్, బాంబులు, మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీఏ మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని, అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు. రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# పూర్తి అయిన మహిళలకు చేతి వృత్తులకు శిక్షణ

**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో మహిళలకు చేతివృత్తులు నేర్పించి వారి కుటుంబాలకు అండగా నిలవాలన్న గొప్ప కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియా రామవరం 9వ వార్డు కౌన్సిలర్ మోరె రూప ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి చేతి వృత్తుల టీచర్ స్వాతి శిక్షణ నివ్వగా మగ్గం వర్క్ శిక్షణ బుధవారంతో ముగిసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవము 2025 సందర్భంగా జరిగిన క్రీడా కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి ఈ సందర్భంగా మోరే రూప చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. యోగ, పెయింటింగ్, కుట్టుమిషిన్, అల్లికలు, మగ్గం వర్క్ తదితర శిక్షణ తరగతులకు వచ్చి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళలు సొంతంగా చేతులవృత్తులను నేర్చుకొని ఉపాధి పొందుతున్నందుకు కౌన్సిలర్ మోరే రూప సంతోషం వ్యక్తం చేశారు. మహిళల్లో ఈ చైతన్యం మన ప్రాంతానికి వారి వారి కుటుంబాలకు మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు కు, సింగరేణి సేవా సమితి వారికి వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.




# కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట

# గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి

**వీపనగండ్ల ఏప్రిల్ 10నవభూమి-** దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుంది..

సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి

వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై రు ,50 పెంచడానికి ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ



వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నిరంజన్, జక్కుల ఆశన్న, నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, నక్క ఆంజనేయులు, నవీన్, భాస్కర్ , కేశవులు, నరసింహ, శివుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి





**చేగుంట ఏప్రిల్ 10 నవభూమి-** చేగుంట మండలం లో దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వడియారం అనంతసాగర్ ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఐకిబి సెంటర్లను, ఇబ్రహీంపూర్ సహకార సంఘం సెంటర్ ను ప్రారంభించడం జరిగింది . మరియు రుక్మాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది శంకరంపేట్ కెనాల్ రుక్మాపూర్ నుండి మాచిన్ పల్లి గ్రామం వరకు ఉన్నటువంటి కెనాల్ ను దగ్గర ఉండి పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి తక్షణ కాలంలోనే పనులు చేసి వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి సీనియర్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి ఇబ్రహీంపూర్ సహకార సంఘం వైస్ చైర్మన్ తానిషా కార్యవర్గ సభ్యులు, ఏపిఎం లక్ష్మి నరసమ్మ ఎంపీడీవో చిన్నారెడ్డి ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి తాజా మాజీ జెడ్పిటసి ముదాం శ్రీనివాస్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఐకెపి సిబ్బంది సి ఏ లు సీసీలు వివిధ గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఆరబోసిన రైతులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన

# దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట ఏప్రిల్ 10 నవభూమి-** చేగుంట మండలం లిరెడ్డిపల్లి గ్రామంలో %చీ=జు+టా% నిధుల ద్వారా మంజూరు అయిన 15 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ అధిక నిధులు తీసుకువచ్చి పల్లెలను పచ్చగదిద్దడంలో దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ రెడ్డిపల్లి ప్యాక్స్ చైర్మన్ మేకల పరమేష్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ మహేశ్ మోజమిల్ ,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉద్దీన్ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్ రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్ మాజీ దుబ్బాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూకంటి రాజా గౌడ్ కన్యారాం సతీష్ సంద్రుగు శ్రీకాంత్ అయిత పరంజ్యోతి రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చేన్నసేన, నాగరాజు,బలరాం,శ్రీనివాస్, నదిమ్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

